CONSULATE GENERAL OF THE UNITED STATES OF AMERICA

HYDERABAD, INDIA

March 29, 2011

MEDIA NOTICE

For Immediate Release

యుఎస్ ఫ్రాంచైజింగ్ వాణిజ్య బృందం : ఇది మిమ్మల్ని మిలియనీర్లుగా మార్చేయనుందా?

హైదరాబాద్: క్రికెట్‌కి, కెంటకీ ఫ్రైడ్ చికెన్‌కి, కర్వ్స్ ఫర్ వుమెన్ వంటి సంస్థల మధ్య వున్న సారూప్యత ఏమిటి? ఏమిటంటే .. ఈ మూడూ కంపెనీలూ ఫ్రాంచైజ్ పద్ధతిలో లాభకరమైన వ్యాపార నమూనాలను ప్రారంభించిన కంపెనీలు. ఇప్పుడివన్నీ భవిష్యత్తులో మరింత విస్తరించేందుకు కావలసిన అభివృద్ధి ప్రణాళికలపై గురిపెట్టాయి.

ఈ ఒరవడిని మరింత విశాలపరచడం, మరింత లబ్ది చేకూర్చే ఫలితాల సాధన లక్ష్యంగా 15 అమెరికన్ ఫ్రాంచైజ్ బృందాలు 2011, ఏప్రిల్ 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లో పర్యటించనున్నాయి. హైదరాబాద్ నగరంలో వ్యాపారాభివృద్ధికి ప్రగతిశీలమైన అవకాశాల గురించి మరింత అవగాహన కోసం ఈ బృందాలు ఇక్కడి పారిశ్రామిక వేత్తలు, వాణిజ్యరంగ నేతలు, సంస్థలతో భేటీ కానున్నాయి.

అమెరికన్ వాణిజ్య విభాగం ద్వారా ఏర్పాటైన ఫ్రాంచైజింగ్ వాణిజ్య బృందం భారత పర్యటనకు రావడం ఇదే మొట్టమొదటి సారి. హైదరాబాద్ పర్యటన అనంతరం ఈ బృందం ముంబాయి, న్యూఢిల్లీలోనూ పర్యటించబోతోంది. హైదరాబాద్‌లోని వాణిజ్య ప్రతిభ, ఫ్రాంచైజింగ్ ప్రతిపాదనలను అందిపుచ్చుకునే సామర్థ్యాలు ఇద్దరికీ లాభదాయకంగా నిలుస్తాయి. ఇవి ఆహార, పానీయాల రంగంలోనూ, సేవల రంగంలోనూ భాగస్వామ్యం కోసం ఆకర్షణీయమైన అవకాశాలను కల్పిస్తాయి.

ఈ పర్యటనలో పాల్గొనబోతున్న అమెరికన్ ఫ్రాంచైజ్ సంస్థలు ఆయా రంగాల్లో అత్యంత విజయవంతమైనవే కాక అందరూ కోరుకునేవి కూడా. వీటిలో ఆపిల్‌బీస్, బాన్నాస్ట్రోస్ కెఫ్స్ అండ్ కాఫీ, సీకేఈ రెస్టారెంట్స్ - కార్ల్స్ జూనియర్, డెన్నీస్, ఫోకస్ బ్రాండ్లు - ప్లోట్జ్‌స్కీస్ డెలి, మోస్ సౌత్‌వెస్ట్ గ్రిల్, కార్వెల్ ఐస్‌క్రీమ్, జానీ రాకెట్స్, మోలీ మెయిడ్, వన్ అండ్ ఫోర్ ఎల్ఎల్‌సీ - వండర్‌వర్క్స్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్, టైటానిక్ పీజియన్ ఫోర్జ్, క్రైమ్ మ్యూజియం, పోలో ట్రాపికల్, రేడియో షాక్, రీటాస్ ఐస్, యునైటెడ్ ఫ్రాంచైజ్ గ్రూప్ - ఎంబ్రాయిడ్ మీ, బిల్‌బోర్డ్ కనెక్షన్, వెండీస్ /ఆర్బీస్ ఇంటర్నేషనల్, వింగ్‌జోన్, విచ్‌విచ్ ఉన్నాయి. అంతేకాకుండా ఈ పర్యటన వివరాలను సమగ్రంగా అందించేందుకు అమెరికా సంయుక్త రాష్ట్రాల నుంచి 'ఫ్రాంచైజ్ టైమ్స్' పత్రిక ప్రతినిధులు కూడా రానున్నారు.

ఫ్రాంచైజింగ్ ఒక విలక్షణమైన వ్యాపార దృక్పథం. దీని ద్వారా ఫ్రాంచైజీలు బాగా గుర్తింపు పొందిన బ్రాండ్ అనుసరిస్తున్న విజయవంతమైన వ్యాపార నమూనాలను తమకనుగుణంగా మార్చుకుని, దానిని అమలుచేయడానికి వీలవుతుంది. ఫ్రాంచైజ్ హక్కులను కొనడానికి పెట్టుబడి కొంత పెద్దమొత్తంలోనే అవసరం అవుతుంది. కానీ ఫ్రాంచైజింగ్ వల్ల నాణ్యమైన భాగస్వామ్యం, అంతకన్నా ముఖ్యంగా ఘన విజయాలు సాధించినట్లు రుజువైన వ్యాపార నమూనాలు లభ్యమవుతాయి.

ఈ సంయుక్త వాణిజ్యం వల్ల భారతీయ భాగస్వామికి మాతృసంస్థతో కలసి కొత్త కొత్త వాణిజ్యాలను అభివృద్ధి చేయడం, వికసింపచేయడానికి వీలవుతుంది. ప్రపంచస్థాయి నాణ్యత, విశ్వస్థాయి గుర్తింపు, అత్యధిక లబ్ది చేకూర్చేందుకు అవసరమైన మార్గదర్శకత్వాన్నీ, దానితోపాటు అత్యుత్తమ ఆచరణ ప్రణాళికను మాతృసంస్థ అందిస్తుంది.

భారత మార్కెట్లు ఫ్రాంచైజింగ్ బూమ్‌కి సంసిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం భారతదేశంలోని ఫ్రాంచైజీ మార్కెట్ విలువ 3.3 బిలియన్ డాలర్ల మేరకు ఉంటుందని అంచనా. ఇది 30 శాతం ఎదుగుదల రేట్‌తో విస్తరిస్తోంది. ఇప్పటికే దేశంలో 700కి పైగా ఫ్రాంచైజ్ వ్యవస్థలు పనిచేస్తున్నాయి. వీటిలో 10 శాతం అంతర్జాతీయ సంస్థల నిర్వహణలో ఉన్నాయి. అయితే మొత్తం రిటైల్ రంగంతో పోలిస్తే ఈ వాటా చాలా తక్కువే. భారతీయ వినియోగదారుల మార్కెట్ పరిపక్వతతో ఇతర అభివృద్ధి చెందిన దేశాల స్థాయికి చేరుకుంటున్న కొద్దీ సంఘటిత రిటైల్ రంగం కూడా గణనీయంగా పెరుగుతుంది. ఫ్రాంచైజింగ్ వాటా కూడా పెరిగి మొత్తం సంఘటిత రిటైల్ రంగంలో 50 శాతానికి చేరుకునే అవకాశాలున్నాయి.

పైన పేర్కొన్న యూఎస్ ఫ్రాంచైజ్‌లలో దేనిపైన అయినా మీకు ఆసక్తి ఉంటే యూఎస్ వాణిజ్య సేవావిభాగానికి చెందిన సత్యప్రభను satya.prabha@trade.gov ద్వారా సంప్రదించండి. ఇప్పటికే యూఎస్ వాణిజ్య సేవా విభాగం ద్వారా కర్వ్స్ ఫర్ వుమెన్, సబ్‌వే, టెక్సాస్ చికెన్ వంటి విజయవంతమైన అమెరికన్ ఫ్రాంజైజ్‌లు హైదరాబాద్‌కి వచ్చాయి.

ఇంకా వివరాలు కావాలన్నా, ఈ పర్యటనలో పాల్గొనబోతున్న ఫ్రాంచైజ్‌ల ప్రొఫైల్స్‌ను సమీక్షించాలన్నా http://www.buyusa.gov/india/en/ftm.html ను విజిట్ చేయండి.

దీనికి సంబంధించి ఇంకా సమాచారం కావాలంటే మీరు వీరిని సంప్రదించవచ్చు.

Public Diplomacy - Media Office
Paigah Palace 1-8-323, Chiran Fort Lane
Begumpet, Secunderabad 500 003
http://hyderabad.usconsulate.gov